- నల్లబెల్లిలో ఏడుగురు ఇన్విజిలేటర్ల తొలగింపు
- పెరగనున్న డయాబెటిస్ ఔషధ ధరలు!
- రేప్‌పై జడ్జి వ్యాఖ్యలు అమానవీయం: సుప్రీం
- ఫ్లైట్‌లో వచ్చి గ్యాస్‌కట్టర్‌లతో ఏటీఎంల చోరీ
- కొత్తగూడెంలో ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీ!

-లోపలి పేజీల్లో...



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

గురువారం THURSDAY 27.3.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 271 ‖ వెల (Price) రూ.6.50

త్రయోదశి | గురువారం, సూర్యోదయం: 6-15, సూర్యాస్తమయం: 6-28. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి రాత్రి 11-04 వరకు. నక్షత్రం: శతభిషం రాత్రి 12-34 వరకు. వర్జ్యం: ఉదయం 9-06 నుంచి ఉదయం 10-34 వరకు. రాహుకాలం: పగలు 1-52 నుంచి పగలు 3-24 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-19 నుంచి ఉదయం 11-08 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-12 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-56 నుంచి రాత్రి 7-24 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# ఉప ఎన్నికలు రావు.. ఇది రేవంత్ తీర్పు!



ఉప ముఖ్యమంత్రి భట్టి వ్యాఖ్యలకు నిరసనగా సభా ప్రాంగణంలో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ సభ్యులు

## ఎవరు ఎటువైపు వచ్చినా బై ఎలక్షన్స్ ఉండవు

## అసెంబ్లీ సాక్షిగా ఫిరాయింపులకు సీఎం అభయం



## కేసు సుప్రీంకోర్టులో ఉండగానే ప్రకటించిన ముఖ్యమంత్రి

అధ్యక్షా!.. తమరి ద్వారా నేను చెప్పదలుచుకున్న. ఎవరైతే సభ్యులున్నరో వాళ్లు ఆందోళన చెందాల్సిన పన్లేదు. ఏ ఉపఎన్నికలూ రావు. వారు కోరుకున్నా ఉపఎన్నికలు రావు. అటోళ్లు ఇటొచ్చినా, ఇటోళ్లు అటుపోయినా ఉపఎన్నికలు రావు. హరీశ్‌రావు బాగా గుర్తుచేసిండు. విషయం సుప్రీంకోర్టులో ఉన్నది. సబ్‌జ్యుడీస్ అయిన విషయాన్ని లోపల నేను మాట్లాడితే కొంత ప్రొటెక్షన్ ఉన్నది కానీ, బయట మాట్లాడితే ప్రొటెక్షన్ ఉండదు. దిస్ హౌస్ ఈజ్ ఇమ్యూన్ ఫర్ సర్టెన్ లాస్. అధ్యక్షా.. తమరి నాయకత్వంలో సభకు రక్షణ ఉన్నది. ఈ సభలో మనం కొన్ని విషయాలు ప్రస్తావించొచ్చు. కానీ సభ బయట, ఉప ఎన్నికలు వస్తయ్.. అయిపోయింది.. వచ్చేవారమే ఎన్నికలు! ఇదంతా ఉత్తదే అధ్యక్షా! అదేం జరిగేది లేదు, పొయ్యేది లేదు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదు. ఉపఎన్నికల మీద మనం దృష్టి పెట్టాల్సిన పనిలేదు.

- అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

రాజ్యాంగం ప్రవచించిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో కొన్ని సంప్రదాయాలు, పద్ధతులు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. మూల స్తంభాలైన న్యాయ, శాసన, కార్యనిర్వాహక వ్యవస్థల మధ్య ప్రకటితంగానూ, అప్రకటితంగానూ కొన్ని నైతిక రేఖలు గీసి ఉన్నాయి. ముఖ్యంగా ఒక వివాదాస్పద అంశం న్యాయవ్యవస్థ పరిధిలో ఉన్నప్పుడు మిగిలిన వ్యవస్థల్లోని వ్యక్తులు ఎంత పెద్ద పదవిలోఉన్నా, ఎంత గొప్పవారైనా, ఎంత ముఖ్యులైనా, దానిపై మాట్లాడకుండా సంయమనం పాటించడం అనేది సంప్రదాయం. ఒకవేళ తెలిసీతెలియక సదరు అంశం చట్టసభల్లోనో, బహిరంగంగానో చర్చకు వచ్చినా... అది ప్రస్తుతం న్యాయవ్యవస్థ సమీక్షలో ఉన్నదని, ఇప్పుడు మాట్లాడటం సరికాదని, కోర్టుతీర్పు వెలువడిన తర్వాత స్పందిస్తామని చెప్పడం పరిపాటి. అత్యున్నత పదవుల్లో ఉన్నవారు కూడా న్యాయవ్యవస్థను ఇలా గౌరవించారు. కోర్టు పరిశీలనలో ఉన్న అంశంపై సభలో మాట్లాడరాదని పార్లమెంటరీ ప్రొసీజర్ బుక్‌లోని 1021 పేజీలోనూ స్పష్టంగా పేర్కొనబడి ఉన్నది.

కానీ, తెలంగాణలో అందుకు భిన్నమైన వాతావరణం కనిపిస్తున్నది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న కేసు సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు విచారణలో ఉండగానే.., రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ అంశంపై ఏకంగా తనదైన శైలిలో తీర్పు ఇచ్చినంతపని చేశారు. బుధవారం శాసనసభలో మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఫిరాయించిన ఎమ్మెల్యేల సీట్లలో ఉపఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదని కుండబద్దలుకొట్టారు. ముఖ్యమంత్రి వ్యవహారశైలిపై న్యాయ, రాజ్యాంగ నిపుణుల నుంచి, రాజకీయ పరిశీలకుల నుంచి విస్మయం వ్యక్తమవుతున్నది.

### కోర్టు పరిధిలోని అంశాన్ని ఎలా ప్రస్తావిస్తారు?

### పార్లమెంటరీ రూల్స్‌ని సీఎం ఉల్లంఘించారు

### అసెంబ్లీలో బీఆర్‌ఎస్ పాయింట్ ఆఫ్ ఆర్డర్

### సుప్రీంకోర్టు కన్నా గొప్ప అనుకుంటున్న రేవంత్

### ఆ వ్యాఖ్యల్ని కోర్టు దృష్టికి తీసుకెళ్తాం: కేటీఆర్

హైదరాబాద్, మార్చి 26 (నమస్తే తెలంగాణ): ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల అంశం దేశ సర్వోన్నత న్యాయస్థానంలో విచారణలో ఉండగా తీర్పును ప్రభావితం చేసేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన శాసనసభ్యులకు వ్యతిరేకంగా కోర్టు తీర్పు చెప్తే.. వారి అసెంబ్లీ సెగ్మెంట్లలో మళ్లీ ఎన్నికలు తప్పవు అని సర్వత్రా భావిస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి తానే తీర్పు చెప్తున్నట్టుగా చేసిన వ్యాఖ్యలపై విస్మయం వ్యక్తమవుతున్నది. అసెంబ్లీలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. 'సభ్యులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. ఏ ఉప ఎన్నికలు రావు. (బీఆర్‌ఎస్ సభ్యులనుద్దేశించి) వారు కోరుకున్నా రావు, వారి ఉప ఎన్నికలు వారు కోరుకున్నా రావు, వారు ఇటొచ్చినా, అటొచ్చినా, ఎటొచ్చినా కూడా ఏ ఉప ఎన్నికలు రావు. (సబ్ జ్యుడీస్ అని) హరీశ్‌రావు గారు గుర్తు చేసినట్టుగా విషయం › 2వ పేజీలో

**గతంలో కవితకు బెయిల్‌పైనా రేవంత్ అనుచిత వ్యాఖ్యలు**
- ఆగ్రహం వ్యక్తంచేసిన సుప్రీంకోర్టు
- క్షమాపణ చెప్పిన ముఖ్యమంత్రి › 2

## 'కమీషన్ల' వివాదం సభలో వాగ్యుద్ధం

- సచివాలయంలో కాంట్రాక్టర్లు ధర్నాలు చేస్తలేరా?.. మీ ఎమ్మెల్యేలే ఆరోపించారు
- వాటికి ప్రభుత్వం జవాబు చెప్పాలి.. అసెంబ్లీ సాక్షిగా విరుచుకుపడిన కేటీఆర్
- ఒళ్లు దగ్గరపెట్టుకొని మాట్లాడాలంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బెదిరింపులు
- కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్టు ప్రకటించిన ప్యానల్ స్పీకర్
- డిప్యూటీ సీఎం వ్యాఖ్యలనూ తొలగించాలన్న బీఆర్‌ఎస్.. మైక్ ఇవ్వని సభాపతి › 2
- భట్టి వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్‌ఎస్ సభ్యుల వాకౌట్.. అసెంబ్లీ గేటుముందు ధర్నా

## 16 నెలల్లో మీడియాకు 200 కోట్ల యాడ్స్!

- ఉద్యమ పత్రికపై కాంగ్రెస్ సర్కారు కక్ష!
- అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ఒక్క అడ్వర్టయిజ్‌మెంట్‌నూ ఇవ్వని ప్రభుత్వం
- సర్కారు పక్షపాత ధోరణిపై విమర్శలు

అసెంబ్లీలో మంత్రి పొంగులేటి వెల్లడి › 3




# ధరల మంట.. కొలువు తంటా!


## మోదీ సర్కార్ అతిపెద్ద వైఫల్యాలివే.. 'ఇండియాటుడే' సర్వేలో వెల్లడి

ధరల కట్టడిలో, ఉద్యోగ కల్పనలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా ఫెయిల్




- నిరుద్యోగం అతిపెద్ద సమస్యన్న 24% మంది
- ధరల్ని భరించలేకపోతున్నామన్న 64% జనం

*దేశంలో ధరల మంట సామాన్యుడిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. కొలువుల కల్పన లేకపోగా ఉద్యోగ భద్రత కూడా కరువవడం యువతను ఆందోళనకు గురిచేస్తున్నది. ఇండియాటుడే నిర్వహించిన తాజా సర్వేలో బీజేపీ సర్కారు వైఫల్యాలపై ప్రజలు కుండబద్దలు కొట్టారు. మోదీ పాలనలో కార్పొరేట్‌లకే ఎక్కువ లబ్ధి కలిగిందని 61శాతం మంది అభిప్రాయపడ్డారు.* › 7



**ఇంజినీరింగ్ చదివినా 83% మందికి 'నో జాబ్స్'** › 7

46% బిజినెస్ గ్రాడ్యుయేట్లదీ ఇదే పరిస్థితి.. అన్‌స్టాప్ రిపోర్ట్



**భారత్ నుంచి బయటపడతాం!** › 7

22% సంపన్నుల మనోగతం 'కొటక్ ప్రైవేట్' సర్వేలో వెల్లడి

**అమెరికాకు.. జీ హుజూర్**

- డిజిటల్ ట్యాక్స్ రద్దు.. ఏప్రిల్ 1 నుంచే అమలు
- కేంద్రం నిర్ణయంతో గూగుల్, ఎక్స్, మెటా, అమెజాన్ తదితర అమెరికా సంస్థలకు లాభం › 8



**సుంకాలే.. ఆటంకాలు**


- ట్రంప్ ప్రతిపాదనతో భారత ఫార్మా పరిశ్రమపై తీవ్ర ప్రతికూల ప్రభావం
- దేశీయ ఔషధ ఎగుమతుల్లో ఇప్పటికీ అమెరికా వాటా 31 శాతం › 8
- టారిఫ్‌తో తగ్గనున్న విదేశీ మారకం
- రాజ్యసభలో ఎంపీ పార్థసారథిరెడ్డి



› 12

**ఆరు నెలలుగా రాని వేతనం పంచాయతీ ఉద్యోగి ఆత్మహత్య**

మెదక్ జిల్లాలో విషాదం




# దళితబంధుకు 'కన్నం'!

## లబ్ధిదారులకు ఇచ్చే నిధుల్లో ఓ అమాత్యుడి కమీషన్ల వేట

- అనుకూల అధికారి సాయంతో బేరసారాలు
- చెప్పిన యూనిట్ తీసుకోవాలంటూ ఒత్తిడి
- అయితేనే బకాయిలు చెల్లిస్తామని హుకుం
- ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 7వేల మందికి చెందిన రూ.281 కోట్ల నిధులపై కన్ను
- మార్గదర్శకాలను తుంగలోతొక్కి వసూళ్లు
- అధికారులకు పలువురు లబ్ధిదారుల మొర
- ఏమీ చేయలేక చేతులెత్తేసిన యంత్రాంగం

హైదరాబాద్, మార్చి 26 (నమస్తే తెలంగాణ): దళిత బంధు లబ్ధిదారులను కాంగ్రెస్ సర్కారు ఆది నుంచీ అనేక ఇక్కట్లపాలు చేస్తున్నది. నిన్నమొన్నటి వరకు నిధులు విడుదల చేయకుండా ముప్పుతిప్పలు పెట్టింది. రోడ్డెక్కి పోరాటాలు చేస్తేకానీ అంగీకరించలేదు. బీఆర్‌ఎస్ నేతలు, దళిత బంధు లబ్ధిదారుల పోరాటంతో ఎట్టకేలకు దిగివచ్చింది. బకాయి నిధులను విడుదల చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అయినప్పటికీ ఇప్పుడు ఆ నిధులపై ఉత్తర తెలంగాణకు చెందిన ఓ మంత్రి, కాంగ్రెస్ కీలకనేత కన్నేశారు. వాటా ఎంతో చెబితేనే, తాము చెప్పిన › 11వ పేజీలో

# కుర్చీ కోసం కుమ్ములాట!

**మంత్రి పదవులపై కాంగ్రెస్‌లో పీటముడి**

- ఆయన తమ్ముడికిస్తే.. తన భార్యకూ ఇవ్వాల్సిందేనంటున్న ఉత్తమ్! › 11
- వివేక్ బదులు తమకు ఇవ్వాలంటున్న మాదిగ సామాజికవర్గం ఎమ్మెల్యేలు
- ఎస్టీలకు ప్రాతినిధ్యం కోసం లంబాడాల ధర్నా.. నేనేం తక్కువ: మల్‌రెడ్డి